# క్రీస్తు అనే పేరే తప్పు అంటూంటే

# క్రీస్తు సంఘం ఏమిటి?

==========================

అపోస్తలులెవరికి యేసు అనే పేరు గాని, క్రీస్తు అనే పేరు గాని తెలియవు. వారికి తెలిసిందల్లా "యషువ మెస్సీయ" అని మాత్రమే. వారు బోధించినది "యషువ మెస్సీయ" నామము మాత్రమే. అపొస్తలుల అనంతరము వచ్చిన క్రూరమైన తోడేళ్ళు (అ.కార్య 20:29,30) పేరును మార్చివేసి గ్రీకులో ఈసోస్ క్రిస్టోస్ అని, ఇంగ్లీషులో జీసస్ క్రైస్ట్ అని, 1611 తరువాత వచ్చిన ఇంగ్లీషు బైబిల్లో జీసస్ క్రైస్ట్ అని, 1818లో తెలుగులో వచ్చిన తెలుగు బైబిల్లో యేసుక్రీస్తు అని తప్పుడు తర్జుమాలు చేసి ఆయన నిజమైన పేరును ( "యషువ మెస్సీయ" ) క్రైస్తవ ప్రపంచానికి మరుగు చేసేసారు. చరిత్ర తెలియని తప్పుడు బోధకులు 1818లో వచ్చిన "యేసుక్రీస్తు" అనే పేరును మొదటి శతాబ్దంలో అపొస్తలులు ఉపయోగించారని అబద్దాలు చెపుతుంటే, బుద్ధీ, జ్ఞానం, వివేకం లేని విశ్వాసులు గంగిరెద్దులా తల ఊపుతూ ఈ అబద్ధ బోధకులందరికి దాసోహం చేస్తున్నారు.

ఆది అపొస్తలుల కాలంలో అనగా మొదటి శతాబ్దములో అపొస్తలులు విమానంలో ప్రయాణం చేశారని, సెల్ ఫోనుల్లో మాట్లాడుకున్నారని చెపితే మీరు నమ్ముతారా? నమ్మరు

కదా! మరి అలాంటప్పుడు ఆది అపొస్తలులు క్రీస్తు, క్రీస్తు సంఘము అని అన్నారంటే ఎలా నమ్ముతున్నారు? తెలుగు బైబిలు ఎప్పుడొచ్చిందో తెలియని పిచ్చి బోధకులు చెప్పే పిచ్చి మాటలు నమ్మి మోసపోకండి.

ఆది అపొస్తలులందరు "యషువ మెస్సీయ" అనే నామమునే బోధించారు. ఆ నామమునే బాప్తిస్మములు ఇచ్చారు, స్వస్థతలు చేసారు.. ఈ అబద్ద బోధకులేంటి బాష భాషకు ఒక్కో పేరు పెట్టుకుని చెత్త సువార్త / సాతాను సువార్త చేస్తూ జనాలను పరలోకరాజ్యం తీసుకు వెళ్ళగలరా? మరి ఎవరివలనను రక్షణ కలుగదు, ఈ నామముననే రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము ఆ.కార్య 4:12 అని అపొస్తలులు బోధిస్తే ఈ చెత్త క్రైస్తవ బోధకులు బోధించే ఈ తప్పుడు నామములు / ఈ నకిలీ నామములు ఎక్కడనుండి వచ్చాయి? ఇవి మనుష్యుల (తర్జుమాదారులు) పెట్టిన దేవదూషణ నామములు యోహాను 5:43, ప్రకటన 13:1, 17:3 నిజమైన పేరు చెప్పినప్పుడు సంతోషించడానికి బదులు ఈ సాతాను బోధకులు, వీరిని వెంబడించు సాతాను విశ్వాసులు విషపు నురుగులు కక్కుతున్నారు. ఇట్టి దుర్బోధలనుండి బయటకు వచ్చి వచ్చి మొదటి శతాబ్దపు అపొస్తలుల బోధను వెంబడించండి.

క్రీస్తు సంఘం  అనే ఇది కూడా ఒక మతశాఖే. 1965 ప్రాంతంలో జె.సి.బెయిలీ అనే అమెరికన్ దొర ద్వారా ఇండియాకు వచ్చింది. క్రీస్తు సంఘం వారు చెపుతున్న అబద్దాలు నమ్మి మోసపోకండి. క్రీస్తు, క్రైస్తవుడు, క్రీస్తు సంఘం అనే ఈ  మాటలు తెలుగు బైబిల్లో 1818 నుండే తెలుసు. అంతకు ముందు లేనప్పుడు మొదటి శతాబ్దంలో అపొస్తలులు ఎవరు ఎక్కడ బోధించారు? ముందు తెలుగు బైబిలు  చరిత్ర, ఇంగ్లీషు బైబిలు చరిత్ర, గ్రీకు బైబిలు చరిత్ర,

హెబ్రీ బైబిలు చరిత్ర తెలుసుకుని మాట్లాడటం మంచిది. అబద్దాలను సత్యముగా బోధించిన, వాటిని నమ్మినా నరకానికి వెళ్ళవలసి ఉంటుంది. అది గుర్తుంచుకొని బోధలు చెయ్యండి.

"క్రీస్తు సంఘము" అనే ఈ మతశాఖ మూడు అబద్దపు పునాది రాళ్ళ మీద ఉంది.

**1. ఆదివారము పునరుత్థాన దినమని.......మార్కు 16:9**

**2. ఆదివారం రొట్టె విరిచారని...................అ.కార్య 20:7**

**3. ఆదివారము చందా ఎత్తారని...............1కొరింథీ 16:1-3**


వాస్తవానికి ఈ మూడు రిఫరెన్సులు వీళ్ళు సరిగా పరిశీలించలేదు. పరిశీలిస్తే అవి మూడు ఏమిటో అర్థం అయ్యేది.

## ఆదివారం యషువ మెస్సీయ సమాధినుండి లేచాడా?

## ఆయన ఎప్పుడు చనిపోయాడు? ఎప్పుడు లేచాడు?

=====================================================

మెస్సీయ పస్కా పశువుగా బైబిలు క్యాలెండరు ప్రకారం మొదటి నెలయైన ఆబీబ్ / నీసాన్ 14వ తేదీన చనిపోయి యోనా సూచక క్రియ ననుసరించి మూడు రాత్రుళ్ళు-మూడు పగళ్లు భూఘర్భంలో ఉండి ఆబీబ్ / నీసాన్ 17వ తేదీన సమాధి నుండి లేచాడు అనునది నగ్న సత్యం. ఈ గుడ్డి బోధకులు అనుకుంటున్నట్లు "గుడ్ ఫ్రైడే - ఈస్టర్ సండే" అనేది రోమన్ కథోలిక్స్ ద్వారా ప్రవేశపెట్టిన తప్పుడు సిద్ధాంతాన్ని ప్రొటస్టెంట్ సంఘాలు గుడ్డిగా అనుసరిస్తున్నాయి. గనుక ఆదివారం పునరుత్థాన దినం కాదు. ఆబీబ్ / నీసాన్ 17వ తేదీ




యషువ మెస్సీయ పునరుత్థానదినం మార్కు 16:9-20 వచనాలు ప్రాచీన ప్రతులలో లేనివి పరిశుద్ధ బైబిల్ రుజువు పరుస్తుంది చూడండి, చదవండి.

# ఆదివారం రొట్టె తిని ద్రాక్షారసం త్రాగారా?

=======================================

అ.కార్య 20:7 వచనం హెబ్రీ బైబిలు ప్రకారంగా అది పస్కా పండుగ నుండి పెంతేకొస్తు పండుగ మధ్యలో వచ్చే ఒక షబ్బాతు (శనివారం) రాత్రి అపోస్తలులు కూడుకుని తినిన మామూలు ఆహారం. అది ప్రభురాత్రి భోజనం సంస్కారం కాదు. ఇక్కడ కూడా ఈ గుడ్డి బోధకులు విశ్వాసులను మోసం చేస్తూ ప్రతి ఆదివారం పగలు ప్రభురాత్రి భోజనం అని చెప్పి మోసగించి రొట్టె-ద్రాక్షరసం ఇచ్చేస్తున్నారు. 15 ఇంగ్లీషు బైబిళ్ళలో అ.కార్య 20:7 శనివారము రాత్రి మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు అని ఉంది. క్రీస్తు సంఘ మతశాఖ అబద్ధ బోధకుల్లారా ఆ వాక్యాలు మీరు చదవలేదా? మీరు మీ విశ్వాసులకు చెప్పకుండా ఎందుకు దాచి ఉంచారు ఈ విషయం?

**అ.కార్య 20:7వ వచనము అనేక బైబిళ్ళలో ఏమని ఉందో తెలుసా మీకు?**

ఒకసారి ఈ క్రింది బైబిల్ వెర్షన్స్ లో చూడండి.

**1. ది న్యూ ఇంగ్లీషు బైబిల్:**

"శనివారము రాత్రి మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు...."

**2. కంకార్డెంట్ వెర్షన్:**

"షబ్బాతు దినములలో ఒక దినమున మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు...."

**3. ది న్యూ టెస్టమెంట్ బై విల్లీం బార్క్లీ:**

"శనివారము సాయంత్రమున మేము సహవాస భోజనమునకు కూడినప్పుడు...."

**4. గుడ్ న్యూస్ ఫర్ మోడెరన్ మేన్:**

"శనివారము సాయంత్రమున మేము సహవాస భోజనమునకు కూడినప్పుడు...."

**5. డయాగ్లాట్: ఇంటర్ లైనర్ ట్రాన్స్లేషన్ బై బెన్ విల్సన్:**

"షబ్బాతులలో మొదటన మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు...."

**6. ది కింగ్ డమ్  ఇంటర్ లైనర్ ట్రాన్స్లేషన్ ఆఫ్ ది గ్రీక్ స్క్రిప్చర్స్:**

"షబ్బాతులలో ఒక షబ్బాతున మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు..."

**7. న్యూ ఇంటర్ నేషనల్ వెర్షన్ ఇంటర్ లైనర్ గ్రీక్/ఇంగ్లీష్ న్యూ టెస్టమెంట్:**

""షబ్బాతులలో ఒక షబ్బాతున మేము కూడినప్పుడు..."

**8. ది ఇంటర్ లైనర్ హెబ్రూ/గ్రీక్ ఇంగ్లీషు బైబిల్:**

"షబ్బాతులలో ఒక షబ్బాతున మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు..."

**9. ది జూయిష్ న్యూ టెస్టమెంట్:**

"శనివారము రాత్రి మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు...."

**10. ఫెర్రర్ ఫెంటన్ వెర్షన్:**

"షబ్బాతులలో మొదటన మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు...."

**11. నో గ్రేటర్ లవ్ బై రుచుంగా పొడైట్:**

"శనివారము సాయంత్రమున రొట్టె విరుచుటకు కూడినప్పుడు...."

**12. హోలీ బైబిల్ ఈజీ టు రీడ్ వెర్షన్ బై డబ్లు.బి.టి.సి.**

"శనివారము మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు...."

**13. ది న్యూ టెస్టమెంట్ ఇన్ ది లాంగ్వేజ్ టుడె బై విల్లియం ఎఫ్. బెక్ :**

"శనివారము మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు...."

| శనివారం సాయంకాలం (ఆదివారం మొదలు) | ఆదివారం పగలు |
|---|---|
| 1. సౌలు రొట్టె విరుచు అంటే ఆహారం తినుట.... అ.కార్య 20:7<br>2. అర్ధరాత్రి వరకు ప్రసంగించుట...... అ.కార్య 20:7<br>3. మేము కూడి ఉన్న మేడగదిలో అనేక దీపముండెను... అ.కార్య 20:8<br>4. బతుకు మూడవ అంతస్తు నుండి పడిపోవుట.... అ.కార్య 20:9<br>5. సౌలు క్రిందికి వెళ్లి అతనిని పైకి తెచ్చుట.... అ.కార్య 20:10 | 1. సౌలు తెల్లవారిన తర్వాత బయలుదేరారుట... అ.కార్య 20:11<br>2. సహోదరులను అస్సులో కలుసుకొనుట... అ.కార్య 20:13<br>3. ఓడ ఎక్కి మితులెనేకు వెళ్ళుట..... అ.కార్య 20:14 |

| | |
|---|---|
| 6. మరలా రొట్టె విరిచి తినుట<br>అంటే ఆహారము తినుట....<br>అ.కార్య 20:11<br>7. తెల్లవారు వరకు విస్తారముగా<br>సంభాషించి బయలుదేరుట...<br>అ.కార్య 20:12<br>8. చిన్నవాడిని బ్రతికించి వారికి<br>విశేషమైన ఆదరణ కలిగించుట...<br>అ.కార్య 20:12 | |

గమనిక: సౌలు ఎక్కడ విరిచాడు రొట్టె? ఎక్కడ చేసాడు ఆదివారం ఆరాధన?

సౌలు గారి వాడుక విశ్రాంతి దినమున సమాజమందిరములోనికి వెళ్లి ఆరాధించుట

అ.కార్య 17:2. 1కొరింథీ 11:1

అపొస్తలుడైన సౌలు ఆదివారం ఆరాధన చేయలేదు చేయమని ఎక్కడ చెప్పలేదు గనుక మోసపోకండి

పూర్తి వివరములు "పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ 1" పుస్తకం కొరకై వ్రాయండి

# ఆదివారం చందా ఎత్తారా? అది ఎవరి కొరకు ప్రోగు చేసిన చందా?

===========================================================

1.కొరింథీ 16:1-3 వరకు ఒకసారి చదవండి, చదివారు కదా! ఒక్క నిమిషం ఆగండి. యూదులు షబ్బాతు దినమున ట్రాన్సాక్షన్స్ చెయ్యరు. షబ్బాతు అంటే విశ్రాంతి దినం అయిపోగానే (మత్తయి 28:1) ఆదివారం వస్తుంది గనుక, అప్పుడు ఇచ్చు పుచుకొను విషయాలు చేస్తారు. గనుక శనివారం సమాజంగా కుడి (హెబ్రీ 10:24) ఆరాధనలు ముగిసిన తరువాత యెరూషలేములోను, యూదయలోను సహోదరులకు కరువు తటస్తించినందున (అ .కార్య 11:27-30) వారి కొరకై ప్రోగుచేయుచున్న చందా అది. కానుకలు, అర్పణలన్నీ షబ్బాతు దినమున ఆరాధనలో వారు సమర్పిస్తారు. అవి పరమతండ్రికి చెందినవి. ఈ 1.కొరింథీ 16:1-3 చందా కరువులో ఉన్న పరిశుద్ధుల నిమిత్తమైనది. 2.కొరింథీ 9:1-12 కరువులో ఉన్న పరిశుద్ధుల కొరకు చందా పోగుచేసి వారికి పంపిస్తుంటే, ఈ వాక్యం చూపించి చందా అని కరువులో ఉన్నవారికి ఇవ్వవలసిన సొమ్ము కూడా ఈ అబద్ద బోధకులు ప్రజల దగ్గర దోచేస్తున్నారంటే, ఈ ప్రజలకు తెల్సిన వాక్యమేమిటి? వారి బోధకులు చెప్పే సత్యమేమిటి? గనుక ఆలోచించండి. సహోదరులారా మోసపోకండి, చూసారా "క్రీస్తు సంఘము" అనే మతశాఖ వాళ్ళు జనాలను ఎలా మోసం చేసి పబ్బం గడుపుకుంటున్నారో? ఇందులోనుంచి బయటకు వచ్చిన వేరే గుంపు ఉంది వాళ్ళే క్రైస్ట్ చర్చి. వీళ్లది ఇదే రకం మోసం వెనక పేరు ముందుకి, ముందు పేరు వెనక్కి మార్చుకున్న బుద్ధి బోధ మాత్రం అదే. వీళ్ళు డైనమిక్ ప్రీచర్లో లేక డెమనిక్ ప్రీచర్లో లో విశ్వాసులే గ్రహించుకోవాలి. జయశాలి (ప్రకటన 6:2) అంటే సాతాను గాడి పర్యవేక్షణలో ఉన్న ఈ చెత్త గ్రూపులు కూడా విశ్వాసులను చాల మోసం చేస్తున్నారు గమనించండి.

మొదటి శతాబ్దములో అపోస్తలులెవరూ **"వందనములు"** అని చెప్పలేదు.

"క్రీస్తు సంఘం" అని చెప్పుకునేవారు చెప్పేవి [వందనములు] వాక్యానికి సరిపోవడం లేదు.

ఉదాహరణకు: "క్రీస్తు సంఘం" వారు తరచుగా చూపించే వాక్యం రోమా 16:16. క్రీస్తు సంఘములన్నియు మీకు వందనములు చెప్పుచున్నవి. కాని ఇదే వాక్యాన్ని కరెక్టుగా తర్జుమా చేస్తే **మెస్సీయ సమాజములన్నియూ మీకు సమాదానము కలుగును గాక అని చెప్పుచున్నవి** అని ఉండాలి. ఎందుకటే, తెలుగు బైబిల్లో వందనములు/శుభము అని వ్రాయబడిన చోట హెబ్రీలో షలోమ్ అని వ్రాసి ఉంది.

ఎందుకంటే .... ఒకరనిని ఒకరు పలుకరించుకునేటప్పుడు ఎలా పలుకరించుకోవాలో అనేది మన రక్షకుడు విమోచకుడైన యషువ మెస్సీయ చెప్పియున్నాడు.

క్రీస్తు. క్రైస్తవుడు, క్రీస్తు సంఘము అనునవి అది అపొస్తలులు కట్టిన సంఘాలు కావు. వాటిలో ఆది అపొస్తలుల బోధ మచ్చుకైనా లేదు. ఇప్పటికైనా సత్యం గ్రహించి ఆ మోసపు సంఘాల నుండి ఆ అబద్దబోధకుల బారి నుండి బయటకు వచ్చి సత్యాన్ని వెంబడించి పరమతండ్రి దీవెనలు పొంది పరలోక రాజ్యం చేరడానికి ప్రయత్నించండి.

మీకు ఏమైనా సందేహములు ఉంటే

నేరుగా మాకు ఫోన్ చెయ్యండి

**బ్రదర్: ఐజక్ ఇ. కుసుమ**

**98493 85038**